# <u>పత్రికా ప్రకటన</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ - 2019 నెలను పౌష్టికాహార మాసోత్సవంగా, **పౌష్టికాహారం - ఇంటింటి వ్యవహారం** అనే నినాదంతో పలు కార్యక్రమాలు వివిధ శాఖల సమన్వయంతో గ్రామగ్రామాన, పట్టణాల్లో, వార్డుల్లో అలాగే ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు జరుపనున్నారు. ఈ మాసోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్ని సాంఘిక వర్గాల ప్రజలందరికి సరైన పోషణ, జీవత కాలంలోని మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత (తల్లి గర్భం దాల్చిన మొదటిరోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు), రక్తహీనత నివారణ, విరేచనాల నివారణ, పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం. రాష్ట్ర మంతటా ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 3 వ తేదీన ప్రారంభించనున్నాము. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికారం ఇంటింటి వ్యవహారం అయ్యేలా ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు పైన తెలిపిన అంశాలపై రోజు వారీగా వివిధ కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామా స్థాయిలలో చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమాలు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వరంలో వివిధ శాఖల (వైద్య – ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, సెర్ప్, గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ, యువజన సంక్షేమ శాఖ మొదలగు శాఖలు) సమన్వయంతో ర్యాలీలను, ASHA , ANM మరియు అంగన్ వాడీ కార్యకర్తల ఉమ్మడి గృహ సందర్శనలు, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి మరియు వైద్య శాఖ వారి సహాయంతో గర్భవతులు అందరికి రక్తపరీక్షలు నిర్వహించడం, అందరి పిల్లల బరువును తూచడం, విద్యా శాఖ వారి సహాయంతో పాఠశాలల్లో పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం, పట్టణ మరియు గిరిజన ప్రాంతాలలో వీధి నాటకాలు వేయడం జరుపనున్నాము. అదేవిధంగా వివిధ స్థాయిలలో ప్రజలందరికీ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించి వారు ఖచ్చితంగా పాటించి, ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడం కొరకు కృషి చేస్తున్నాము.

ముఖ్యంగా చివరి వారంలో రక్తహీనత, గ్రామంలో ఉన్న పిల్లలందరి యొక్క పౌష్టికాహార స్థితి యొక్క నివేదికలను ప్రతి గ్రామంలో పోషణ పై చర్చ అనే కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజలందరికి తెలియజేసి వాటిని అరికట్టే దిశగా తదుపరి చేయవలసిన కార్యక్రమాలు మరియు తీసుకోవలసిన నిర్ణయాలపై దృష్టి పెట్టడం జరుగుతుంది.

రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం సెప్టెంబర్ 3 వ తేదీన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి తానేటి వనిత గారి అధ్యక్షతన, రాజానగరం నియోజిక వర్గం MLA జక్కంపూడి రాజా, రాజమండ్రి MP భరత్ రామ్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి దమయంతి ఐఏఎస్, డైరెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్, జెసి2 జి రాజకుమారి, ఐసీడీఎస్ పీడీ డి సుఖజీవన్ బాబు మరియు వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ

కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత గారు ఈస్ట్ గోదావరి జిల్లాలోని రాజానగరం ప్రాజెక్ట్ లో నాలుగు అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించడం మరియు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హాజరైన అంగన్వాడీ కార్యకర్తలకు వారు చేయవలసిన పనులను గురించి లబ్ధిదారులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను గురించి వివరించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, పోషకాహార లోపాన్ని తగ్గించే దిశగా కృషి చేయవలసినదిగా ఆదేశించడం జరిగింది.

ఇందులో ప్రజలందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని పౌష్టికాహారం గురించి పోషణ మరియు ఆరోగ్యానికి సంబందించిన విషయాలను తెలుసుకోవలసినదిగా విజ్ఞప్తి.